క్లుప్తంగా

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

చౌటుప్పల్ : పారిశుద్ధ్య కార్మికుల వేతనాన్ని రూ.1000 పెంచుతూ సీఎం కేసీఆర్ ప్రకటన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మంగళవారం సీఎం చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పలువురునాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ కృషి

రాజాపేట : ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, జిల్లా నాయకులు చెక్క వెంకటేశం, ఆదినారాయణ, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

మోత్కూరు: బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. మే డే వారోత్సవాల సందర్భంగా మంగళవారం మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలోని శివనగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పైళ్ల రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేషం, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పైళ్ల యాదిరెడ్డి, మోత్కూరు వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, పైళ్ల వెంకట్‌రెడ్డి, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాలు, ప్రభాకర్, రమేష్, నర్సింహ, చంద్రయ్య, బుగ్గరాములు పలువురు నాయకులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని దుపెల్లి సమీపంలోని శ్రీ సాయి వెంకటేశ్వర మోడరన్ రైస్ మిల్లులో సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం మే డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్ బోడ సుదర్శన్ ఉప్పల ముత్యాలు, పోలేపాక యాదయ్య, ఎలగందుల అంజయ్య, కట్ల యాదగిరి, బలికే మొగులయ్య, సుద్దాల సాయికుమార్, ఎర్ర కిరణ్ పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి

మోత్కూరు : పంచాయతీల్లో మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు వెయ్యి రూపాయల వేతనం పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ గొప్పగా చెప్పడం సరి కాదన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలన్నారు.

నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో విఫలం

భువనగిరిటౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో జరిగిన ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 16న చౌటుప్పల్‌లో నిర్వహించనున్న జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, కవుడే సురేష్, ఎండి ఖయ్యుం, చెన్న రాజేష్ ఉన్నారు.

భారత రాజ్యాంగాన్ని ఉచితంగా అందజేయాలి

భువనగిరిటౌన్ : భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందజేయాలని మంగళవారం ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేంద్ర మహరాజ్, గాలయ్య, లింగస్వామి, నర్సింగ్‌రాజు, శ్రీను, శాంతికుమార్, సురేష్, శివ, నర్సింహ, రాజేష్ ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

వలిగొండ : మండలంలోని అరూర్ లోని బద్దం రామకృష్ణ రెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించనున్న ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు మంగళవారం రూ. 25 వేల విరాళాన్ని ఆదివారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సీఎం రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో భిక్షపతి, ప్ర మోద్ కుమార్, మల్లయ్య, రామాచారి, మల్లేశం, రాందాసు, నారాయణ పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. ఇద్దరికి గాయాలు

భువనగిరి : ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన భువనగిరిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి పట్టణానికి చెందిన రేణుకబాయితో పాటు మరో ఇద్దరు ఆటోలో చౌటుప్పల్ జరిగే శుభకార్యానికి వెళ్తున్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ సమీపానికి వెళ్లగానే పందుల గుంపు ఒక్కసారిగా ఆటోకు అడ్డురావడంతో అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న ఇద్దరి స్వల్ప గాయాలు కావడంతో చికిత్స కోసం భువనగిరి ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీలు

- సాధువెల్లిలో వీధుల్లో పారుతున్న మురుగు నీరు
- రోగాల బారిన పడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు


పొంగి పొర్లుతున్న డ్రెయినేజీ


వీధిలో పారుతున్న మురుగు నీరు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సాధువెల్లి గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. గ్రామంలో నిర్మించిన అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీల్లో మురుగు నీరు పారడం లేదు. దీంతో వీధుల్లో మురుగు నీరు ప్రవహిస్తుండడంతో ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి వీధులు కంపు కొడుతున్నాయి. దోమల బెడద పెరిగి విష జ్వరాల బారిన పడుతున్నామని గ్రామస్తులు వాపోతు న్నారు.

గ్రామ శివారులో కాల్వలు లేకపోవడంతోనే..

ఊరి శివారులో డ్రెయినేజీ గుండా వచ్చే మురుగు బయటకు వెళ్లేందుకు పూర్తిస్థాయిలో కాల్వలు లేవు. ఎన్నో ఏళ్లుగా గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ పొలంలోకి డ్రెయినేజీ నీరంతా పోయేది. కానీ గత కొన్నేళ్లుగా డ్రెయినేజీ నీటిని పొలంలోకి రాకుండా ఆ రైతు అడ్డుకట్ట వేశాడు. దీంతో ఆ నీరంతా బయటకు వెళ్లలేక డ్రెయినేజీలు బయటకు పొంగిపొర్లుతున్నాయి. నెల రోజుల నుంచి డ్రెయినేజీల నుంచి నీళ్లు రోడ్ల మీద ప్రవహిస్తున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఊరి శివారులో డ్రెయినేజీ నీరు బయటకు వెళ్లే విధంగా పూర్తి స్థాయిలో కాల్వలు నిర్మించి ఇళ్ల మధ్యలోకి ము రుగు రాకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రోగాల బారిన పడుతున్నాం



మా వీధిలో డ్రెయినేజీ నీరు పారడం లేదు. వీధిలో ఇళ్లముందు నుంచి నీళ్లు వెళ్తున్నాయి. దీంతో దోమలు విపరీతంగా పెరిగి జ్వరాల బారిన పడుతున్నాం. రాత్రి సమయాల్లో దుర్వాసన భరించలేకపోతున్నాం. పాలకులకు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.

– కుందనపల్లి యాదగిరి, సాధువెల్లి

ఎవరూ పట్టించుకోవడం లేదు



గ్రామంలో కొన్ని రోజులుగా డ్రెయినేజీ నీరంతా ఎక్కడిక్కడ ఆగిపోవడంతో రోడ్ల మీద నుంచి ప్రవహిస్తూ, ఇళ్ల ముందు నిలుస్తున్నాయి. దీంతో దుర్వాసనను భరించలేకపోతున్నాం. ఇంట్లో కూర్చుని అన్నం కూడా తినలేని పరిస్థితి నెలకొన్న పట్టించుకోవడం లేదు. గ్రామంలోని మురుగు నీరు బయటకు వెళ్లడానికి శాశ్వత పరిష్కారాన్ని చూపాలని కోరుతున్నాం.

– గుజ్జుక ఎల్లుభాయ్, మాజీ సర్పంచ్

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


ఆలేరు మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి అన్నారు. మంగళవారం కొలనుపాక, ఆలేరు మార్కెట్ యార్డులను ఆయన పరిశీలించారు. మార్కెట్‌లో హమాలీలు, టార్పాలిన్లు కొరత ఉందన్నారు. మ్యాచర్‌తో సంబంధం లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్లెపు అడివయ్య, సహదేవ్, బాలమల్లేష్, మురళి, మోతిలాల్, లక్ష్మయ్య, స్వామి, బీరయ్య పాల్గొన్నారు.

వలిగొండ : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని పహిల్వాన్ పురం,టేకుల సోమారం, వర్కట్ పెల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. తరుగు పేరుతో మిల్లర్లు దోపిడీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో చీరిక శ్రీశైలం రెడ్డి, మెట్టు రవీందర్ రెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, దండెం నర్సిరెడ్డి, వెంకటేశం, ముత్యాలు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

శత జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న జక్కలి ఐలయ్య

చౌటుప్పల్ : ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా జరపుకోవాలని టీటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈ నెల 4న శత జయంతి ఉత్సవ సభ (మినీ మహానాడు) నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండి.హన్నుభాయ్, నాయకులు నల్ల పర్వతాలు, సిలివేరు నర్సింహ్మ, ఎండి.వహీద్, వర్కాల వెంకటేశం, భిక్షపతి, తడక కోటేశ్వర్, తొర్పునూరి శ్రీనివాస్, సుంకరి జంగయ్య, వినుకొండ ఉపేందర్‌చారి పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి


మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని తరుగు పేరుతో కోత విధించకుండా వెంటనే కొనుగోలు చేయాలని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతో అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోయారని అన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, కౌన్సిలర్ మోటె రజితరాజు, నాయకులు రాఘవరెడ్డి, అనిరెడ్డి జగన్‌రెడ్డి, కాసుల అంజయ్య, బండారు ప్రకాశ్‌రెడ్డి, గునిగంటి రమేశ్, సర్పంచులు బొడిగె శంకరయ్య, లింగస్వామి, ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, శ్రీనివాస్, భారత లవకుమార్, శశికళ, పాండు, కుక్క కుమార్, కీర్తి సంజీవ, రాజిరెడ్డి, శ్రీనివాస్, బాబు తదితరులున్నారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలని వినతి

భువనగిరిటౌన్ : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కిసాన్ కాంగ్రెస్ బృందం మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, అన్వేష్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యుడు రాజయ్య, మర్రి నర్సింహారెడ్డి, ఆదిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


బొమ్మలరామారం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుధీర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జూలూరు, అలీనగర్, పెద్దగూడెం, జగత్‌పల్లి, పిలాయిపల్లి, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి, మామిళ్లగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి, సీఈఓ రెబ్బస్ నర్సింహ, ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యాకరి రేణుక నర్సింగ్‌రావు, పద్మారెడ్డి, ఎల్లారెడ్డి, అందెల హరీష్, గోడ్ల ప్రభాకర్, మట్ట బాలమణిసుదర్శన్, ఎంపీటీసీలు శంకరమ్మకిష్టయ్య, బుచ్చయ్య, సుమలత లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని ప్యారారం గ్రామంలో ధీశాలీ మహిళ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిమ్ముల రవీందర్ రెడ్డి, విజయ లక్ష్మి, నర్సింహ రెడ్డి, అరుణ, చందర్,భూపాల్ రెడ్డి, మంజుల,హరిలాల్, యాదగిరి, మధు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి


ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తున్న సూర్యనారాయణ రెడ్డి

భువనగిరి : కళాశాలల్లో ఏర్పాటు చేసే జాబ్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో 12 కంపెనీలకు చెందిన నిర్వాహకులతో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు. అనంతరం బాబ్ మేళాలో పాల్గొన్న 196 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన 75 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసి జాయినింగ్ లెటర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ లీలా అర్బన్, టీం లీస్, హెటిరో కంపెనీల ప్రతినిధులతో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సీహెచ్ నవీన్, అధ్యాపకులు ఎల్మారెడ్డి, సుధాకిశోర్, బసవరాజు, వెంకటేష్, వీరేందర్, మౌనిక పాల్గొన్నారు.

ఘనంగా రేణుకాఎల్లమ్మ కల్యాణం


కల్యాణంలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీరేణుకా ఎల్లమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ఉదయం శ్రీరేణుకా ఎల్లమ్మ కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, రైతు సమితి మండల కోఆర్డినేటర్ ఇంద్రారెడ్డి, ఎస్ఐ గర్షకోట మధు, ఉప సర్పంచ్ నవ్య, ఎస్ఐ గర్షకోట మధు, మాజీ ఎంపీపీ హేమలత, మాజీ సర్పంచ్‌లు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి

ఆత్మకూరు(ఎం): బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలకు ప్రతిఒక్కరూ సహకరించాలని సర్పంచ్ జన్నాయికోడె నగేష్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గర్షకోట మధు, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి, హెల్త్ సూపర్ వైజర్ సాంబులమ్మ, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాదయాత్రను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : సీఎల్‌పీ నేత బట్టి విక్కమార్క చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో ప్రచా రం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రమోద్‌కుమార్, జహంగీర్, బబ్లూ, హరిప్రసాద్ పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలోని రైతు వేదికలో రెండో విడత సబ్సిడీ గొర్రెల పంపిణీపై మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్ గణేష్‌యాదవ్, ఎంపీటీసీ వసంతబస్వయ్య, సోం రమేష్, ఉష, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

వాగుపై బ్రిడ్జి నిర్మించాలని వినతి

మోటకొండూర్ : కాటేపల్లి శివారులో బ్రిడ్జి నిర్మించాలని మాజీ ఎంపీటీసీ బాల్ద రామకృష్ణ మంగళవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

32మందికి జరిమానా

మోత్కూరు : సరైన ధ్రువ పత్రాలు , నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుత పట్టుబడిన 32మందికి రామన్నపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జరిమానాలు విధించిందని ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలి

ఆత్మకూరు(ఎం): ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శులకు ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ బండారు యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో గ్రామాలకు ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శులను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పద్మావతి, ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు పాల్గొన్నారు.

జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి


సంస్థాన్ నారాయణపురం : కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న కార్యదర్శులు


భూదాన్‌పోచంపల్లి : నల్లటి దుస్తులు ధరించి నిరసన తెలుపుతున్న కార్యదర్శులు

భూదాన్‌పోచంపల్లి : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా నల్ల దుస్తులు ధరించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శులు శివకుమార్, శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, పరమేశ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌నాయక్, నర్సింహ, నరేశ్, సుభాష్, రజిత, మాధురి, అరుణ, సుమలత, సునిత, అంజలి, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెకు పలువురు సీఐటీయూ నాయకులు కార్యదర్శులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీరాములు, యాదమ్మ పాల్గొన్నారు.

గుండాల : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెకు మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.షర్ఫొద్దీన్ సంఘీభావం తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట శ్రమదానం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాసాచారి, ఎం.రాజు, బాలలక్ష్మి, ప్రియాంక, డి.రాజు, విజయ, సరిత, సైదులు, రమేష్, నూరొద్దీన్, మధు, మౌనిక, నాగరాజు పాల్గొన్నారు.

వలిగొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. బతుకమ్మలు ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శివ, స్వరూప,సురేష్, నవనీత, స్నేహాలత, రమేష్, సైదులు, చంద్రమౌళి,కవిత, విజయ్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెకు పలువురు కారోబార్లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు కోటేశ్వర్‌గౌడ్, శశిధర్‌రెడ్డి, అశోక్, నందాల సాయి, శ్రీనివాస్, కారోబార్లు భిక్షపతి, వెంకటేస్, శ్రీశైలం ఉన్నారు.

చౌటుప్పల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

రాజాపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెకు సీపీఐ నాయకులు, సర్పంచులు గుంటి మధుసూదన్‌రెడ్డి, గొడుగు రాజు, బూర్గు భాగ్యమ్మ, జూకంటి మమతలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు నవీన్, రేకులపల్లి భాస్కర్‌రెడ్డి, స్వర్ణ, మమత, మౌనిక, జ్యోతి, దేవమణి, బిర్రు పవన్, గుజ్జ ఉమేష్, చక్రిధర్, సిద్ధు, నజీర్, సంపత్, లక్ష్మణ్, వెంకటేశ్, గాంధీ, రాజమహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకరావాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని కోరనున్నట్లు తెలిపారు. నిరవధిక సమ్మెకు సంఘీభావం చెప్పిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లగ్గాని రమేష్ గౌడ్, సర్పంచ్‌లు సుబ్బురు వెంకటేశ్వర్లు, సామ తిరుమల రెడ్డి, నాయిని నార్సింహరెడ్డి ఉన్నారు.

రామన్నపేట : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బోనాలు ఎత్తుకుని నిరసన తెలిపారు. డప్పుచప్పుళ్లతో ఎల్లమ్మగుడి వరకు ప్రదర్శనగా బోనాలు తీసుకువెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వరూప, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి శిరీష, రమాదేవి, సుధ, పావని, లావణ్య, కోశాధికారి అయ్యపరెడ్డి, మీడియాకన్వీనర్ పవన్‌కుమార్, వేణు, రసూల్, రమేష్, నరేష్, ఉమాశంకర్, మహేష్, వెంకటేష్, విఠల్, ఉపేందర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు కడిలబావితండా, రాధనగర్‌తండా సర్పంచ్‌లు కాట్రోత్ శ్రీను , వాంకుడోత్ సోమలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు వెంకటేష్, మండల కమిటీ అధ్యక్షుడు అమరేందర్, జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ మమత, సుభాష్, పాండు, గౌరవ అధ్యక్షులు నరేష్, లక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గంగారాం, శ్రీశైలం, సతీష్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెకు మండల కారోబార్లు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కుశంగల భాను,హనుమాన్, సురేంద్ర నాథ్,రమాదేవి, భాను, స్వప్న, మల్లేష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా మంగళవారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఎదుట ముగ్గులు వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, ఇస్మాయిల్, వెంకటేష్, వెంకటేష్, శోభన్, చంద్రశేఖర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం


మహిళా రైతులతో మాట్లాడుతున్న మందుల సామేల్

అడ్డగూడూరు : రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో నెలకొన్న సమస్యలను వివరించారు. వెంటనే స్పందించిన ఆయన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌తో ఫోన్‌లో మాట్లాడి మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోకుండా తాలు పేరుతో ధాన్యాన్ని కటింగ్ పెట్టి రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మంత్రి సివిల్ సైప్‌లై డీఎం గోపీకృష్ణతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఆయన వెంట పలువురు రైతులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన బోయిని యాదగిరి(65) మంగళవారం మృతి చెందాడు. చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ నిధి నుంచి మృతుడి కుటుంబానికి రూ. 30 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహ రెడ్డి , ఉపాధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు అబ్బయ్య, సిబ్బంది నర్సింహ, నాగరాజు, నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న కప్రాయపల్లికి చెందిన లారీ డ్రైవర్ కొంగరి కిరణ్‌కు మంగళవారం పలువురు లారీ డ్రైవర్‌లు రూ. 22వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్‌లు తాల్లపెల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవానికి ఆహ్వానం

వలిగొండ : మండలంలోని అరూర్‌లో ఈ నెల 5న నిర్వహించనున్న శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయకమిటీ సభ్యులు మంగళవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అందజేశారు. కల్యాణ మహోత్సవానికి రావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సయ్య, మాజీ సర్పంచ్‌లు దానయ్య, చెమ్మయ్య, నరసింహారెడ్డి, స్వామి, లింగయ్య, నాగరాజు, శ్రీను, రవి పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రామన్నపేట : ఈ నెల 7న నిర్వహించనున్న భరోసా సభకు సంబధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం బీఎస్పీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బెల్లి మల్లయ్యయాదవ్, పావురాల నర్సింహయాదవ్, మండలఅధ్యక్షుడు మేడి సంతోష్, ఉపాధ్యక్షుడు గూని రాజు, ప్రధానకార్యదర్శి నకిరేకంటి నర్సింహ, కోశాధికారి గట్టు నర్సింహ, వంగాల నవీన్, నటరాజ్, బొడ్డు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

రామన్నపేట : మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల రజిత అనే నిరుపేద మహిళకు మన ఆపద్భాంధవుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కుట్టుమిషన్‌తో పాటు బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు నీలం శేఖర్, సామాజిక కార్యకర్త వేముల సైదులు, ఉపేందర్, సైదులు, జయప్రకాష్, రాంరెడ్డి, లింగారెడ్డి, ప్రసాద్, వైశాలి, జాహ్నవి, సౌందర్య, రాములమ్మ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు దొనకొండ అలివేలుకు మంగళవారం సమిష్టి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో శంకరయ్య, ఆగయ్య, నర్సింహ , సుధీర్ ఉన్నారు.

'అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు'

ఆలేరురూరల్ : ఆలేరు అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేషం అన్నారు. పట్టణ కేంద్రంలోని రహదారి బంగ్లాలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బీర్ల అయిలయ్యకు లేదన్నారు. అండర్‌పాస్ విషయంలో బీజేపీ నాయకులు అనాలోచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. అర్థ రహిత విమర్శలు మానుకోవాలని లేని ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బేతి రాములు, నర్సింహులు, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, మొరిగాడి వెంకటేష్, చింతకింది మురళి, పంతం కృష్ణ, రమణ, బానుచందర్, జల్లి నర్సింహులు, బాలస్వామి, పత్తి వెంకటేష్, కుండె సంపత్, అనసూయ, పూల శ్రవణ్, సంపత్, ఉప్పలయ్య, అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం జెడ్పీ పాఠశాలలో 1996–97 పదోవ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి ఉపాధ్యాయులు అమర్, విజయరావు, వేణు, సలీమా, వనమ్మలను సన్మానించారు. విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆందోజు శంకరాచారి, గిరి, జంగయ్య, గజ్జి వెంకన్న, వెంకటేష్, కవిత, హేమలత పాల్గొన్నారు.